# అవినీతి నిరోధక చట్టం - 1988

సెక్షన్ 3 : I.P.C. సెక్షన్ 165 (A) లోని నేరాలు పట్టతగిన నేరాలు. వీటికి మూడేళ్ళ వరకు జైలుశిక్ష, లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు.

I.P.C. 161, 165, 165 (A) ఈ చట్టంలోని సెక్షన్లకు ప్రతిరూపమైనవి. వాటిని కూడా చదవాలి.

సెక్షన్ 4 : ప్రభుత్వోద్యోగి చట్టబద్ధంకాని బహుమతి తీసుకొన్నట్లయితే : -

1. సెక్షన్ 161 లేదా 165 ఐపిసి లేదా ఈ చట్టంలోని సెక్షన్ 5లోని క్లాజు (ఎ) లేదా (బి) మేరకు నేర విచారణ జరుగుతుంటే ముద్దాయి చట్టబద్ధంకానీ బహుమతి లేదా విలువైన వస్తువులు తన కోసం, ఇతరుల కోసం తీసుకున్నట్లు, తీసుకునేందుకు ఒప్పుకున్నట్లు నిరూపించబడితే అందుకు సంబంధించి వ్యతిరేక నిర్ధారణ లేనప్పుడు ఆ వ్యక్తి అలాంటి బహుమతి లేదా విలువైన వస్తువు అక్రమంగా, బహుమానంగా, దురుద్దేశ్యంతో ఇచ్చినట్టు భావించబడుతుంది.

2. సెక్షన్ 165 (ఎ) ఐపిసి లేదా ఈ చట్టంలో సెక్షన్ 5, సబ్ సెక్షన్ 3, క్లాజ్ (2) ప్రకారం నేర విచారణ జరుగుతుంటే ముద్దాయి చట్టబద్ధంకాని ప్రతిఫలం తీసుకున్నా, లేదా తీసుకోడానికి ప్రయత్నించినా

(బి) ఏ ప్రభుత్వోద్యోగయినా తన వద్ద గల విచారణ లేదా వ్యవహారం జరిగినా తర్వాత గాని, జరుగుతున్నప్పుడుగాని, లేదా అతనికి సంబంధించిన అధికార నిర్వహణలో లేదా తనపై

అధికారి వద్ద ఈ వ్యవహారాలు జరుగుతున్నప్పుడు, అలాంటి ప్రభుత్వాధికారి, ఉద్యోగధర్మంగా తను చేసే పనికి, చేయాల్సిన పనికి తన కొరకు లేదా ఇతరుల కోసం, ఎవరి నుంచయినా లేదా వారికి సంబంధించిన వ్యక్తుల నుంచయినా అక్రమంగా విలువైన వాస్తువులను, తగిన ధర ఇవ్వకుండా తీసుకున్నా, లేదా తక్కువ ధర, లేదా ప్రతిఫలం ఇచ్చి తీసుకున్నా లేదా తీసుకోడానికి ప్రయత్నించినా లేదా తీసూకొనేందుకు ఒప్పుకున్నా.

(సి) స్వాధీనం చేయబడ్డ లేదా స్వాధీనంలో వుండే ఆస్తిని స్వలాభానికై దురుద్దేశ్యంతో లేదా మోసంతో దుర్వినియోగం చేసినా

(డి) అవినీతి పద్ధతిలో లేదా ప్రభుత్వ అధికారి తన హోదాను దుర్వినియోగం చేసి, తన కోసం, ఇతరుల కోసం విలువైన వస్తువులు, డబ్బు సంబంధమైనవి తీసుకున్నా.

(ఇ) అతనుగానీ లేదా అతని తరపున వుండే వ్యక్తులుగాని తాను ఉద్యోగంలో వున్నప్పుడు ధన సంబంధం లేదా ఆస్తులుగాని తన ఆదాయానికి మించి కలిగివుంటే అందుకు సరైన వివరాలు ఇవ్వలేనప్పుడు

(2) ఏ ప్రభుత్వ ఉద్యోగయినా అక్రమ దుష్ప్రవర్తనకు ఒక సంవత్సరానికి తక్కువకాకుండా 7 ఏళ్ళకు మించని జైలుశిక్ష జరిమానాతో శిక్షార్హుడే.

అయితే కోర్టువారు సరైన కారణాలు రాతపూర్వకంగా చూపించి ఒక సంవత్సరం కంటే తక్కువ జైలుశిక్ష విధించవచ్చు

(3) ఎవరైనా అలవాటు ప్రకారం

(ఎ) సెక్షన్ 162, 163, ఐ.పి.సి.లో శిక్షించబడే నేరాలు చేస్తే,

(బి) సెక్షన్ 165, (ఎ) ఐ.పి.సి.లోని నేరం చేస్తే అలాంటివారు సబ్ సెక్షన్ 2లో చెప్పిన మేరకు శిక్షార్హులు.

(సి) (ఎ) సబ్ సెక్షన్ 1 క్లాజు (సి) (డి)లోని నేర ప్రయత్నం చేస్తే మూడేళ్ళకు మించని జైలుశిక్ష లేదా జరిమానా లేదా రేండింటికి శిక్షార్హులు.

(బి) సబ్ సెక్షన్ 2 మేరకు జరిమానా విధించేప్పుడు ముద్దాయి అక్రమంగా తీసుకున్న బహుమతులు లేదా విలువైన వస్తువులు దృష్టిలో వుంచుకోవాలి. మరియు సబ్ సెక్షన్ 1 క్లాజులో శిక్ష విధించేప్పుడు ముద్దాయి ఆధీనంలో వుండే ఆదాయానికి మించిన ఆస్తులను దృష్టిలో వుంచుకోవాలి.

4. ఈ సెక్షన్‌లోని నిబంధనలను ఇతర చట్టాల నిబంధనలకు అదనంగా ఉపయోగించుకోవాలి.

సెక్షన్ 5 (అ) : ఈ చట్టంలోని నేర దర్యాప్తు విధానం :

1. ఈ చట్టంలోని నేరాల దర్యాప్తు క్రింద తెలిపిన హోదాకు తక్కువ కాని పోలీసు అధికారులు చేయాలి.

A. Delhi Special Establishment Inspector హోదా గలవారు

B. కలకత్తా, మద్రాసు నగరాల్లో Assistant Police Commissioner హోదాకు తక్కువకానివారు.

C. బొంబాయి నగరంలో Police Superintendent హోదాకలవారు.

D. ఇతర ప్రదేశాల్లో హోదాకు తక్కువకానివారు.

1st Class Magistrate ఉత్తర్వు లేకుండా సెక్షన్ 161, 165, 165 (ఎ) ఐపిసి నేరాలు, ఈ చట్టంలోని సెక్షన్ 5 లోని నేరాలను దర్యాప్తు చేయవచ్చు. ముద్దాయిలను వారెంటు లేకుండా అరెస్టు చేయవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వంచే అధికారమివ్వబడ్డ ఏ పోలీసు ఇన్‌స్పెక్టరయినా పై విధంగా దర్యాప్తు చేయకూడదు.

సెక్షన్ 5 (1) (ఇ)లో తెలిపిన నేరాన్ని గురించి ఎస్పీ ఉత్తర్వు లేకుండా దర్యాప్తు చేయకూడదు.

2. సబ్‌సెక్షన్ 1 లో తెలిపిన పోలీసు అధికారులు దర్యాప్తు చేసేప్పుడు ముద్దాయికి సంబంధం వున్న బ్యాంకు ఖాతా పుస్తకాలు మొదలైనవి తనిఖీ చేసి వాటి నకళ్ళను పొదండానికి అధికారం వుంది. అయితే పై క్లాజులో చెప్పిన దర్యాప్తు అధికారం ఎస్పీ, అతనికంటే పై అధికారి ఉత్తర్వులు పొందిన తర్వాతనే చేయాలి.

సెక్షన్ 6 : ప్రాసిక్యూషన్ ముందు అనుమతి అవసరం

1. సెక్షన్ 161, 164, 165 ఐపిసి, ఈ చట్టంలో సెక్షన్ 5 (2) (3) (ఎ) లోని నేరాలలో ప్రాసిక్యూషన్ ముందు అనుమతి క్రింది విధంగా పొందాలి.

(ఎ) కేంద్రప్రభుత్వ ఉద్యోగి అయితే - కేంద్రప్రభుత్వ అనుమతి.

(బి) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగయితే - రాష్ట్ర ప్రభుత్వ అనుమతి.

(సి) ఏ ఇతర అధికారయినా - వారిని తొలగించే అధికారం గల అధికారి అనుమతి

2. అనుమతి ఇవ్వడానికి ఏదైనా సమస్య ఏర్పడితే, ఉద్యోగి నేరం చేసిన సమయంలో అతనిని తొలగించే అధికారం గల ప్రభుత్వ అనుమతి పొందాలి.